

డీపీఆర్వోగా క్రిష్ణమూర్తి బాధ్యతల స్వీకరణ

నస్పూర్, మే 13 (ఆంధ్రజ్యోతి) : మం చిర్యాల జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో) ఎం. క్రిష్ణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రస్తుతం ఓ.డీ పై పని చేస్తుండగా పూర్తి బాధ్యతలతో ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్, అద నపు కలెక్టర్ మోతిలాల్‌లను మర్యాద పూ ర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

జన్నారం, మే13(ఆంధ్రజ్యోతి): జన్నా రం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి గా తీర్చిదిద్దాలని అదే విధంగా బారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మంత్రి సీతక్కకు మండల అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీరాముల కొండయ్య, కోడూ రి చంద్రయ్యలు వినతిపత్రం అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న ఆదివాసీ గ్రామాలు అధికంగా ఉన్నాయని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దితే వైద్యం అందరికి అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్, పురుషోత్తం, రాజన్న, రియాపత్ అలీ, వామన్, పాల్గొన్నారు.

ఏజెన్సీ భూముల స్వాధీనంలో

జాప్యమేల..?



ఏజెన్సీ భూమిలో సర్వే జరుపుతున్న రెవెన్యూ అధికారులు (ఫైల్)

- రెవెన్యూ, పోలీస్‌శాఖల దోబూచులాట
- కస్టడీకి తీసుకోవాలంటూ ఐటీడీఏ పీవో ఆదేశాలు
- ఆదేశాలను బుట్ట దాఖలు చేసిన అధికారులు
- మూడు నెలలైనా అడుగు ముందుకు పడని వైనం

మంచిర్యాల, మే 13 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామంలో గిరిజన (ఏజెన్సీ) భూములను కబ్జా చేయడమే గాకుండా, అందులో అక్రమంగా రైస్ మిల్లు ఏర్పాటు చేసిన ఘటనలో ఉ న్నతాధికారుల ఆదేశాలు బుట్టదాఖలయ్యాయి. కబ్జాకు గురైంది ఏజెన్సీ భూమి కావడంతో తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఉట్నూరులోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మూడు నెలల క్రితమే తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. అయినా ఆ ప్రక్రియ ముందు కు సాగకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. ఇదిలా ఉండగా భూముల స్వాధీనం సమయంలో శాం తి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉండటంతో పో లీస్ బందోబస్తు కోరామని రెవెన్యూ, తాము సిద్దమే నంటూ పోలీస్‌శాఖలు ఒకదానిపై ఒకటి నెపం నెట్టు కుంటూ దోబూచులాడుతున్నాయి. ఇలా మూడు నెల లుగా కాలయాపన చేస్తున్నాయే తప్ప... ఆక్రమిత భూ ములను మాత్రం స్వాధీనం చేసుకోవడంలో స్థానిక అధికారులు చొరవ తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. 'ఏజెన్సీ భూమి కబ్జా' శీర్షికన నవంబరు 12న 'ఆంధ్రజ్యోతి' జిల్లా అనుబంధంలో కథనం ప్రచురిత మైంది. కథనంపై స్పందించిన ఐటీడీఏ పీవో మరు నాడు దండేపల్లి తహసీల్దార్‌కు సమగ్ర విచారణ జరి పించాలని ఆదేశాలు జారీ చేశారు.

కబ్జా జరిగిందిలా....

ముత్యంపేట గ్రామం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉంది. ఇక్కడ గిరిజన చట్టాలైన 1/70, పేసా చట్టా లు అమలులో ఉన్నాయి. అయినప్పటికీ గిరిజనేతరు లైన ఇద్దరు బడా వ్యక్తులు భూములను కబ్జా చేశా రు. సర్వే నెంబరు 17లో 34గుంటలతోపాటు దాని సమీపంలోని సర్వేనెంబరు 18లో మరోఆరు గుంటల భూమిని కబ్జాచేసిన ఓ బడావ్యాపారి ఏకంగా రైస్‌మిల్లు నిర్మించాడు. ఏజెన్సీ భూమి కబ్జా పర్వాన్ని 'ఆంధ్రజ్యోతి' కథనం ద్వారా వెలుగులోకి తెచ్చింది. ముత్యంపేట గ్రామంలో ఏజెన్సీ భూములను గిరిజ నేతరులు ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుం డా, కనీసం గ్రామ పంచా యతీ ట్రేడ్ లైసెన్స్ కూడా పొందకుండా మినీ రైస్‌మి ల్లు ఏర్పాటు చేశారు. అదే భూమిని ఉట్నూరు లోని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఇళ్లు లేని పలువురు గిరిజను లకు ఇంటి స్థలాల కోసం కేటాయిస్తూ గతంలో ఆదేశా లు జారీ చేశారు. పీవో ఆదేశాల మేరకు భూమిని ఇళ్లు లేని పేదలకు పంచాల్సి ఉండగా, స్థానికరెవెన్యూ అధికారుల నిర్ల క్ష్యం కారణంగా అవి అన్యాక్రాంతం అయ్యాయి. ఈ విషయమై గ్రామస్థులు కొందరు అక్టోబరు 28న కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల విభాగం లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం 'ఆంధ్ర జ్యోతి'లో కథనం ప్రచురితం కావడంతో కలెక్టర్ సూచనల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ నవంబరు 26న అక్రమంగా రైస్‌మిల్లు ఏర్పాటు చేసిన స్థలంపై పూర్తిస్థాయిలో విచారణ జ రపాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. లేఖ ఇచ్చిన నా టి నుంచి గరిష్ఠంగా 7రోజుల లోపు నివేదిక సమ ర్పించాలని ఆదేశాలు జారీచేశారు. అడిషనల్ కలెక్టర్ ఇచ్చిన గడువు ముగియడం, రెవెన్యూ అధికారులు స ర్వే చేపట్టకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో గిరిజ నులు డిసెంబరు 11న ఉట్నూరు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాను కలిసి ఏజెన్సీ భూమిని కాపాడా లని ఫిర్యాదు చేశారు.

పీవో ఆదేశాలతో కదిలిన యంత్రాంగం....

ఓ వైపు కలెక్టర్, మరోవైపు ఐటీడీఏ పీవో ఆదేశాలు ఉండటంతో తప్పనిసరి ... (తరువాయి 7లో)

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

● కలెక్టర్ కుమార్ దీపక్



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూరు, మే 13 (ఆంధ్రజ్యోతి) : రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధా న్యం కొనుగోలు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం చె న్నూరు మండలంలోని కత్తెరసాల, దుగ్నేపల్లి, అంగ్రాజ్‌పల్లి, సుందరశాల, బావురావుపేట, కిష్టంపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంద ర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ధాన్యం విక్ర యించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం క లుగకుండా తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. కొ నుగోలు చేసిన ధాన్యాన్ని రైసుమిల్లులకు తరలించాలని, ధాన్యం విక్రయిం చిన రైతులకు రశీదు అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం కేటాయించిన ప్రకారం ట్యాగింగ్ చేయబడిన రైసుమిల్లులకు త రలించాలని తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అనంత ఈ-సొల్యూషన్ సంస్థపై చర్యలు తీసుకోవాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్



అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేస్తున్న ఈ సొల్యూషన్ ఉద్యోగ కార్మికులు

మంచిర్యాల, మే13(ఆంధ్రజ్యోతి): అనంత ఈ-సొల్యూషన్2.0 ఉద్యోగ, కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవా రం అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ పాఠశాలల్లో అటేండర్, స్వీపర్, పీఈటీ, ఇంగ్లీష్ టీచర్‌గా అనంత ఈ-సొల్యూషన్ విద్యాం జలి 2.0 సంస్థ ద్వారా విధులు నిర్వహిస్తున్నారన్నారు. నేటికి 8 నెలలు గడి చినా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు చెల్లించాలని కలెక్టర్, జిల్లా డీ టీడీఓ, జిల్లా డీఈవో, గిరిజన ఐటీడీఏ ఉట్నూర్ పీవోకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేశామన్నారు. ఇప్పటికైన కలెక్టర్, జిల్లా ఉన్నతాధికారు లు స్పందించి వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో గంట నరేశ్, అనంత ఈ-సొల్యూషన్ వి ద్యాంజలి 2.0 ఉద్యోగ కార్మికులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి స్వరూప, సా యిరాణి, రాజేశ్వరి, ప్రశాంతి, రమ్య, సువర్ణ, ప్రణీత పాల్గొన్నారు.

సికిల్‌సెల్‌పై అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా అధికారి డా. సుధాకర్‌నాయక్

మంచిర్యాల, మే13 (ఆంధ్రజ్యోతి): సికిల్‌సెల్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవ గాహన కలిగి ఉండాలని జిల్లా సికిల్ కార్యక్రమ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు సికిల్‌సెల్ అనీ మియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సికిల్ సెల్ అనీమియా అ నేది జన్యుపరంగా బహుళ తరాల వరకు వచ్చే రక్తసంబంధిత వ్యాధి అ న్నారు. సమాజం అంతటా సికిల్‌సెల్ పరీక్షలు అందుబాటులో ఉండేలా జి ల్లా వైద్య ఆరోగ్యశాఖ పలు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఈ స మావేశంలో వైద్య అధికారి డాక్టర్. శివ ప్రతాప్, హెల్త్ ఎడ్యూకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, నర్సింగ్‌కళాశాల ప్రిన్సిపాల్ సు జాత, సీహెచ్‌వో రామమూర్తి, నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, వైద్య సిబ్బం ది దివ్య, శైలజ, గీత, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్ పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీశ్‌రాజ్



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్

నస్పూర్, మే 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీశ్‌రాజ్ అన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం ప్రోగ్రాం అధికారుల, వైద్యాధి కారులు ఎంఎల్‌హెచ్‌పీ, సూపర్‌వైజర్లు, టీబీ నియంత్రణ అధికారులు సి బ్బందికి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 19 నుంచి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభిస్తున్నామని వంద రోజుల పాటు కొనసా గుతుందన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తొందరగా వ్యాధిని గుర్తించడం సరైన చికిత్స అందించడం ప్రజలలో మ ధుమేహం, హెచ్‌ఐవీ, క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యా ధులతో బాధపడుతున్న వ్యాధులను గుర్తించి పరీక్షలు చేయిస్తామన్నారు. జిల్లాలో వందశాతం ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తా మ న్నారు. గ్రామాల్లో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు ఎంఎల్‌హెచ్‌పీల ద్వారా ప్ర భావిత వ్యాధి గ్రస్తులను గుర్తించి వారి గ్రామంలోనే పరీక్షలు చేయిస్తామ న్నారు. ఇందుకుగాను రెండు వాహనాలను కేటాయించి ఎక్స్‌రే, పరికరాలు సాంకేతిక నిపుణులను కూడ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్య క్ర మంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అనిత, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కృపబాయి, డాక్టర్ అనిల్, జిల్లాలోని 150 మంది వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు పర్యవేక్షకులు జిల్లా టీబీ మేనేజర్ సు రేందర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

● కలెక్టర్ కుమార్ దీపక్



తీగల్‌పహాడ్ పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, మే 13 (ఆంధ్రజ్యోతి) : మారుతున్న పరిస్థితులకు అను గుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్ పట్టణంలోని తీగల్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఏర్పాటు చేసిన సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్ర మానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్యతో కలిసి హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవా లన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధిం చవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆకలింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు చౌదరి, సత్యనారాయణ మూర్తి, కోర్సు డైరెక్టర్ రామన్న, రిసోర్స్ పర్సన్లు మహేశ్, రాజేశ్వరి, రమేశ్, రాజన్న, వివిధ మండలాలకు చెందిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఈడీ దుర్గప్రసాద్

లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలు పాటించాలి

● ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్

లక్షెట్టిపేట, మే 13(ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికలో ప్రతీ ఒక్కరూ నిభందనలు పాటించి పా రదర్శకంగా నిలవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్ అ న్నారు. పట్టణంలోని ఎంపీడీవో మీటింగ్ హాలులో మంగళ వా రం జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, మండలాల ఎంపీడీవోల తో అదేవిధంగా బ్యాంకర్స్, బీసీ వెల్ఫేర్ అధికారులతో సమావే శం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఈడీ మాట్లాడుతూ ఎం పిక చేసే ముందు ప్రతీ దరకాస్తు దారుడి సిబిల్ స్కోర్ తప్ప కుండా చూడాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అ ర్హులైన లబ్ధిదారులకు మాత్రమే రాజీవ్ యువవికాసం అందేలా చూడా ల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్న విషయం గమనించి రాజీవ్ యువవికాసం పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేయా లని సూచించారు.

ఈకార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆజ్మీరా పురుషోత్తం నాయక్, మండల ప్రత్యేకాధికారి అవినాష్, మైనార్టీ శాఖ జిల్లా అధికారి రాజేశ్వరి, ఎంపీడీవోలు సరోజ, జేఆర్ ప్రసాద్, శ్రీని వాస్‌తో పాటు వివిధ బ్యాంక్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్



బెల్లంపల్లిలో పరీక్ష కేంద్రం వద్ద పరిశీలిస్తున్న సిబ్బంది

బెల్లంపల్లి, మే13 (ఆంధ్రజ్యోతి): పాలి టెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకోసం నిర్వహిం చే పాలిసెట్ 2025 పరీక్షలు మంగళవారం ఉమ్మడిజిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 27కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మంచిర్యాలలో 2558 మంది పాలిసెట్ పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 2397 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. బెల్లం పల్లిలో 1081 మందికి 1026 మంది, కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 1032 మం ది కి గాను 965 మంది, నిర్మల్‌లో 2422 మం దికిగాను 2305, ఆదిలాబాద్‌లో 1102 మం దికి గాను 1026మంది అభ్యర్థులు పరీ క్షలు రాశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్ర శాంతంగా జరిగాయని ఉమ్మడి జిల్లాల కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం. దేవేందర్ రెడ్డి తెలి పారు. ఆయా పరీక్ష కేంద్రాలను రాష్ట్ర సాం కేతిక విద్య మండలి ప్రత్యేక అబ్జర్వర్ తారాసింగ్ పర్యవేక్షించారు. వీరితో పాటు అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, సి బ్బంది మహేశ్వర్‌రెడ్డి లక్ష్మీనారాయణతో పా టు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగనీయకుండా పరీక్ష కేంద్రాల వద్ద పో లీసులు బందోబస్తు నిర్వహించారు

శ్రీరాంపూర్ : పాలిసెట్-2025 పరీక్ష మంగళవారం ప్రశాంతంగా ముగిసినట్లు పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్, సింగరేణి పాలి టెక్నిక్ ప్రిన్సిపాల్ పి. శ్రీనివాసరావు తెలిపా రు. ఉదయం 11గంటల నుంచి 1.30 గంట ల వరకు మంచిర్యాలపట్టణంతో పాటు, సీసీ సీ, నస్పూర్ కేంద్రాలలో మొత్తం 2558 మం ది అభ్యర్థులకుగాను 2397 మంది హాజర య్యారని, 161మంది గైర్హాజరయ్యారని పే ర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను ఎస్‌బీ టెట్ ప్ర త్యేక పరిశీలకుడు సతీష్‌కుమార్, ఏసీపీ ప్రకాష్ తనిఖీ చేసినట్లు ఆయన వివరించారు.

సర్వస్వతీ పుష్కరాలకు 30 ప్రత్యేక బస్సులు

మంచిర్యాల, మే13(ఆంధ్రజ్యోతి): ఈనెల 15 నుంచి 26 వరకు కాళేశ్వ రంలోని సరస్వతి పుష్కరాలకు మంచి ర్యాల ఆర్టీసీ డిపో నుంచి 30 ప్రత్యేక బసులను నడిపించనున్నారు. మంచి ర్యాల, చెన్నూర్, శ్రీరాంపూర్ తదితర ప్రాంతాల నుంచి ఎక్స్‌ప్రెస్‌లు, ప్రత్యేక బస్సులను నడిపించనున్నట్లు ఆర్టీసీ డీఎం శ్రీనివాస్ తెలిపారు. భక్తుల కోసం ఎండవేడిమి దృష్ట్యా అనువైన సమయాల్లో బస్సుల వేళలను నిర్ణ యించనున్నట్లు డీఎం పేర్కొన్నారు. ఈ మేరకు ప్రయాణికులు గమనించి పుష్కర పుణ్య స్నానాలకు వెళ్లే భక్తు లు బస్సుల్లో వెళ్లి మొక్కులు తీర్చుకో వాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని అధికారులు పేర్కొన్నారు. అధిక రద్దీ కాకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మంచి నీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

శ్రీరాం'పూర్'..బస్టాండ్

- అసౌకర్యాల తిష్ట
- తాగునీరు కరువు
- కనిపించని టాయిలెట్లు 7

మా మూలాలను కాపాడుకుంటాం

● మంత్రి సీతక్క



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

జన్నారం, మే13 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ గిరిజన సంస్కృతిక, సాంప్రదాయ మూలాల ను కాపాడుకుంటామని, మనుధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా ఉంటామని అంబేద్కర్ కల్పించిన హక్కుల సాధనకు పోరాడుతామని పంచా యతీరాజ్, శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని హరితరిసార్ట్‌లో గత మూడు రోజు లుగా తెలంగాణ ఆదివాసీ గిరిజన శిక్షణ తరగ తులను నిర్వహిస్తున్నారు. ముగింపు రోజు సందర్భంగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ దేశంలో బీజేపీ, ఆర్ఎస్ ఎస్ మనుధర్మశాస్త్రాన్ని అనుసరిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా ఉంటూ అంబేద్కర్ కల్పిం చిన హక్కులకోసం పోరాడుతామన్నారు. ఆది వాసీ గిరిజనులు దేశంలో అత్యధిక సంఖ్య ఉన్నప్పటికీ రాజ్యపాలనతో వెనుకబడి ఉన్నార న్నారు. వారిని గ్రామ గ్రామాన రాజకీయంగా రాజ్యపాలనలో భాగం చేసేందుకే కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు తెలం గాణలో ఆదివాసీ గిరిజనుల నాయకత్వం బలో పేతం చేసేందుకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిక్షణలో సమస్యల పై ప్రశ్నించడం, ప్రజలతో ఉంటూ ప్రజలకు న్యాయం చేయడమే ముఖ్య ఉద్దేశంగా ఆదివాసీ గిరి జనులను తీర్చిదిద్దుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం అంబానీ, అందానిల ఎదుగుదల కోరుకుంటుందే తప్ప ఆదివాసీలను పట్టించుకో వడం లేదన్నారు. అడవులను అంబానీ అదానీ లకు మైనింగ్‌ల పేరిట అప్పజెప్పి ఆదివాసీ గిరి జనుల కొల్లగొడుతున్నారని అన్నారు. కొమురం భీం ఆశయసాధనకు అనుగుణంగా ఆదివాసీ లు ఎల్లప్పుడు పోరాడుతారని వీరిలో చైతన్యం నింపేందుకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నామన్నారు. ప్రతిఒక్కరు బాబాసాహేబ్ అంబే ద్కర్ రచించిన రాజ్యాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఆయన కల్పించిన హక్కుల కోసం పోరాడుతూ రాజ్యపాలనలో మెలకువలు నేర్చుకుంటూ నా యకులుగా ఎదగాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డ వివేక్ అన్నారు. ఎవరి సంస్కృతి, ఎవరి సాంప్ర దాయానికి ఆదివాసీలు వ్యతిరేకులు కాదని అ న్ని వర్గాలవారిని గౌరవిస్తామని తమ సంస్కృతిని, సాంప్రదాయాలను కూడ అలాగే గౌరవించాలని ఎమ్మెల్యే వెడ్మబొజ్జు అన్నారు. ఆదివాసీ గిరిజనులు, సంస్కృతి సాంప్రదా యా లు నాగరికులకు వెలుగును చూపుతాయే తప్ప నష్టం చేయవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తాజా మాజీలతో పాటు నాయకులు ట్రైకార్ చైర్మన్ బెల్లయ నా యక్, ఏఐసీసీ జాతీయ ఆదివాసీ గిరిజన ట్రైనింగ్ కన్వీనర్ రాహుల్‌బల్, ఏఐసీసీ జా తీయ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కన్వీనర్ రాజు, కేంద్ర మాజీ మంత్రి వేణ గోపాల చారి, శ్రీహరిరావు, దండే విఠల్, కంది శ్రీనివాస్, విశ్వ ప్రసాద్, శ్యాంనాయక్, సుగుణలతో పాటు మార్కెట్ క మిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండలాధ్యక్షు డు ముజాఫర్ అలీ పాల్గొన్నారు.

అఘోరి శ్రీనివాస్‌పై అత్యాచారం కేసు

● ఆలస్యంగా వెలుగులోకి

కరీంనగర్ క్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లాకు చెందిన అఘోరి ఎల్లారి శ్రీనివాస్‌పై కొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో అత్యాచారం కేసు నమోదైంది. ఈ కేసు విషయంలో పోలీసులు గోప్యత పాటించడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అఘోరి శ్రీనివాస్ తనను అత్యాచారం చేసినట్లు కొత్తపల్లి మండలానికి చెందిన ఓ బాధితురాలు ఏప్రిల్ 28న స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదే రోజు పోలీసులు అఘోరి శ్రీనివాస్‌పై అత్యాచారం కేసు నమోదు చేశారు. శ్రీనివాస్ ఫోన్‌ద్వారా పరిచయ మైనట్లు, గతేడాది నవంబరులో కలిసిన ట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఆ తరువాత కొత్తపల్లి దేవాలయం వద్ద తనతో అసభ్యకరంగా ప్రవర్తించి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. అనంతరం తనను కొండగట్టు హనుమాన్ దేవాలయం తీసుకెళ్లి వివాహం చేసుకున్నట్లు, 3 లక్షల రూపాయలు కూడా తీసుకున్నట్లు పేర్కొం ది. ఈ కేసులో నిందితుడు శ్రీని వాస్‌ను ఈ నెల 8న హైదరాబాద్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీటీ వారెంట్‌తో కోర్టులో హాజరుపరిచినట్లు, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళకు గాయాలు

బెజ్జూరు, మే 13 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండలంలోని రేచిని గ్రామానికి చెందిన నికూరి సుగుణబాయి అనే మహిళ తునికాకు చెట్టుపై నుంచి పడడంతో గాయాలు అయ్యాయి. తునికాకు సేకరణ కోసం మంగళవారం ఇందూర్‌గాం అటవీ ప్రాంతానికి కూలీలతో కలిసి వెళ్లింది. చెట్టుపైకి వెళ్లి ఆకులు కోస్తుండగా ప్రమాదవ శాత్తు కింద పడడంతో కాలు విరిగింది. దీంతో తోటి కూలీలు చికిత్స కోసం బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్‌కు తరలించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కాగజ్‌నగర్, మే 13 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను గుర్తించి మంగళవారం ఎస్సై మహేందర్ బాధితుడికి అందజేశారు. కాగజ్‌నగర్ మండలం ఈసుగాంలో పదిహే ను రోజుల క్రితం అఫ్సర్ అనే వ్యక్తి సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. అఫ్సర్ ఈసుగాం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను గుర్తించి అఫ్సర్‌కు ఎస్సై అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోయిన బాధితులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

చింతలమానేపల్లి, మే 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన శనిగారపు కమ లకు సీఎంఆర్‌ఎఫ్ కింద చెక్కు మంజూరు కావడంతో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఆదేశాల మేరకు మంగళవారం బీజేపీ నాయకులు ఆమె ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలాజీ, పోశన్న, నానాజీ, సత్తన్న, కిష్టయ్య, రావు, పురుషోత్తంచారి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ఈ పథకం పొందేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల కింద మొత్తం 28,116వరకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా అందాయి. ఇందులో కార్పొరేషన్ల వారిగా ఎస్సీలు 6,836, ఎస్టీలు 7,233, బీసీలు 12,096, మైనార్టీలు 1,918, క్రిస్టియన్‌లు 33మంది దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులను కేటగిరీలుగా విభజించారు. దరఖాస్తులను పరిశీలించి కేటగిరీలుగా ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేస్తున్నారు. రూ.50 వేల నుంచి రూ.4.50లక్షల వరకు రుణాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిబిల్ స్కోర్ ఆధారంగా బ్యాంకు కాన్సెంట్ ఇచ్చిన వారికి మాత్రమే కాన్సెంట్ లెటర్ రానుంది. దాని ఆధారంగానే రుణాల మంజూరు, సబ్సిడీలు విడుదల కానున్నాయి. జిల్లాలో దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంతమంది సిబిల్ స్కోర్ బాగుందో? ఎవరెవరికి రుణాలు మంజూరు అవుతుందన్నది వేచి చూడాల్సిందే.

జిల్లాలో 28,116 దరఖాస్తులు..

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

బ్యాంకు కాన్సెంట్ ఉంటేనే రుణం పొందే అవకాశం

సిబిల్‌స్కోరే కీలకం

బెజ్జూరు, మే 13 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తుదారులు రుణం పొందేందుకు వారి సిబిల్ స్కోర్ కీలకం కానుందని చెబుతున్నారు. బ్యాంకులు సాధారణంగా రుణాలు మంజూరు చేయాలంటే ఎన్నో షరతులు విధిస్తాయి. రుణం మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధించిన పాన్, ఆధార్, తదితర పత్రాలను తీసుకుంటాయి. ఎవరికైనా వాహనాలు, గృహాలు, ఇతర వాటి కోసం రుణాలు మంజూరు చేయాలంటే పాన్‌కార్డు ఆధారంగా బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారిస్తాయి. ప్రధానంగా వ్యక్తిగతంగా సిబిల్ స్కోర్ కీలకంగా ఉంటుంది. ఈ సిబిల్‌స్కోర్ ఆధారంగా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయి.

ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టింది. జిల్లా వ్యాప్తంగా జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీల సమావేశాలు పూర్తయ్యాయి. ఈ సమావేశాల్లో సంబంధిత శాఖల అధికారులతో పాటు లీడ్‌బ్యాంక్ మేనేజర్, ఆయా మండలాల్లోని బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు. దరఖాస్తుల పరిశీలనతో పాటు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపడుతున్నారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధించిన వారి సిబిల్ స్కోర్ ఆధారంగానే రుణాలు మంజూరు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సిబిల్ స్కోర్ లేని దరఖాస్తుదారులకు బ్యాంకులు రుణం కోసం కాన్సెంట్ ఇవ్వడానికి ఆసక్తి చూపడం లేదు. దీంతో ప్రభుత్వ పథకాలకు సైతం సిబిల్ స్కోర్ గండం నెలకొంది. రుణాల మంజూరుపై యువతను పలకరిస్తే అంతా సిబిల్ స్కోర్‌మయమని చెబుతున్నారు.

కొనసాగుతున్న పరిశీలన..

జిల్లాలో ఈ పథకం కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలన కొనసాగుతోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మందికి రూ.6వేల కోట్ల రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో మొత్తం 15మండలాలు, 335గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని ప్రాంతాల్లోనూ రుణాలు మంజూరు చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం అన్ని శాఖలకు లక్ష్యాలను కూడా నిర్దేశించింది. జిల్లాలో మొత్తం అన్ని శాఖల్లోనూ ఈ పథకం కింద 28,116దరఖాస్తులు అందాయి. వచ్చిన దరఖాస్తులపై అధికారయంత్రాంగా విచారణ ప్రారంభించింది.

మండల స్థాయిలో ఎంపీడీవోలతో పాటు సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు మేనేజర్లు రుణాల మంజూరుపై ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక సభల్లోనూ గతంలో రుణాలు తీసుకొని చెల్లించని వారికి ప్రాధాన్యం ఉండదని, బ్యాంకు అధికారులు వెల్లడిస్తున్నారు. గతంలో వాహనాలు, గృహ నిర్మాణం, ఇతర వాటికోసం రుణాలు తీసుకొని బకాయి పడ్డ వారిని అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని చెబుతున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోరును కూడా పరిగణలోకి తీసుకుని బ్యాంకు కాన్సెంట్ ఇవ్వనున్నట్లు పలు బ్యాంకుల ప్రతినిధులు బహిరంగంగానే దరఖాస్తుదారులకు తెలియజేస్తున్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టినందున ఇబ్బందులు రాకుండా చూడాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.


బెజ్జూరులో లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు (ఫైల్)

నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు

జైనూర్, మే 13 (ఆంధ్రజ్యోతి): మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందు కు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నదీం అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలో మైనార్టీ రెసిడెన్సియల్ బాలికల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మైనార్టీ విద్యార్థులకు కోసం కోట్లాది రుపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఉన్నత విద్యను అందిస్తోందని చెప్పారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లల్ని విద్యావంతులుగా తయారు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా జైనూరు పరిసర ప్రాంతంలోని విద్యార్థుల తల్లిదండ్రులు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. అవగాహన సదస్సులో జైనూరు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల ఆర్ఎల్సీ పుష్పలత, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, ప్రిన్సిపాల్ మల్లేశ్వరీ, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అబుతాలిబ్, సన్‌రైస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ షేక్ జమీల్, మాజీ వైస్ ఎంపీపీ షేక్ రషీద్, మండల కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

దహెగాం, మే 13 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం హత్తిని గ్రామానికి చెందిన ఎస్‌వినోద్ ఇంట్లో మంగళవారం 2.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. సమాచారం మేరకు వినోద్ ఇంట్లో తనిఖీలు చేయగా 2.5 క్వింటాళ్ల బియ్యం పట్టుబడ్డాయని చెప్పారు. కేసు నమోదు చేశామని తెలిపారు.

చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు


మాట్లాడుతున్న సీఐ అశోక్, పాల్గొన్న ఎస్సై ఉపేందర్‌రావు

నస్పూర్, మే 13 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ పట్టణంలోని అభినవకాలనీకి చెందిన తిరుపతి ఇంటిలో జరిగిన దొంగతనానికి సంబంధించి ఇద్దరు నిందితులను మంగళవారం అరెస్టు చేసినట్లు మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ తెలిపారు. రాసమల్లె గజానంద్ (దుర్గానగర్ -ఆదిలాబాద్), సయ్యద్ అమాన్ (ధర్మాబాద్, నాందేడ్-మహారాష్ట్ర)లను కోర్టుకు పంపినట్లు తెలిపారు. ఈ నెల 9న తిరుపతి ఇంటికి తాళం పెట్టి కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామానికి వెళ్లాడు. మరుసటిరోజు వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోపలి కి వెళ్లి చూసే సరికి లాకర్ ఓపెన్ చేసి కనిపించింది. అందులో ఉన్న పావుతులం బంగారు చెవి కమ్మలు, నగదు 2వేల రూపాయలు, దేవుడి గదిలో 30 తులాల వెండి ఆభరణలు, హాల్‌లో హోం థియేటర్ సౌండ్ బార్‌లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు మూడు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మంచిర్యాల నుంచి గోదావరిఖని వైపు వేగంగా వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేసి అందులో ఇద్దరు అనుమానితులను విచారించారు. దీంతో చోరీకి పాల్పడింది తామేనని ఒప్పుకున్నారని సీఐ అశోక్ తెలిపారు. రాసమల్లె గజానంద్, సయ్యద్ అమాన్ పట్టుకుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. నిందితుల నుంచి 30 తులాల వెండి వస్తువులు, ఒక కారు, రెండు సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకున్న పోలీసులను డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాశ్ అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్‌రావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య


సులోచన(ఫైల్)

దండేపల్లి, మే 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడెం గ్రామానికి చెందిన తోడేటి సులోచన(43) అనే వివాహిత అనారోగ్యం భరించలేక ఈనెల 9న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. దండేపల్లి ఎస్సై తాహసినోద్దీన్, కుటుం బసభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సులోచన భర్త రవిగౌడ్ 18 నెలల క్రితం బతుకు దెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. సులోచన కొద్ది నెలల నుంచి మానసిక స్థితి బాగులేక ఇబ్బంది పడుతోంది. తనకు దయ్యాలు కనబడుతున్నాయంటూ, బతకాలని లేదని కుటుంబసభ్యులతో తరుచుగా బాధపడేది. దీంతో కుటుంబసభ్యులు ఆమెకు చికిత్స చేయించినా నయం కాలేదు. ఈక్రమంలో ఈనెల 9న ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగి కుటుంబసభ్యులకు ఫోన్ చే సి చెప్పింది. వెంటనే కుటుంబసభ్యులు ఇంటికి వెళ్లి చూసేసరికి కింద పడిఉంది. గమనించిన వారు వెంటనే 108లో లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మంచిర్యాల ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొంది సోమవారంరాత్రి మృతి చెందింది. సులోచనకు భర్త, ఇద్దరు కొడుకులు ఉన్నారు. కొడుకు సాయి పవన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

కుటుంబ కలహాలతో యువకుడు..


రాజేష్(ఫైల్)

లక్సెట్టిపేట, మే 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గోదావరిరోడ్డుకు చెందిన తాగరి రాజేష్ (40) అనే యువకుడు కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపాడు. ఎస్సై కథనం ప్రకారం రాజేష్‌కు భార్య ఇద్దరు కూతుళ్లున్నారు. వృత్తిరిత్యా తను వ్యాన్ డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంత కాలంగా కుటుంబంలో చిన్న చిన్న కలహాలతో మృతుడి భార్య సులోచన సుమారు నెల రోజుల క్రితం తన ఇద్దరు కూతుళ్లను తీసుకుని తన అత్తగారి ఊరైన మందమర్రి మండలం చొప్పరిపల్లికి వెళ్లిపో యింది. అప్పటి నుంచి రాజేష్ తీవ్ర మనస్తాపానికి లోనై మద్యం కు అలవాటు పడ్డాడు. అదే క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఉరి వేసుకున్నాడు. రాజేష్ అక్క మామిడి రాయబోసు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు.

విద్యుదాఘాతంతో మూడు గేదెలు మృతి


మృతి చెందిన గేదెలు

నస్పూర్, మే 13 (ఆంధ్రజ్యోతి): సీతారాంపల్లి గోదావరి సమీపంలో పొలాల్లో ఉదయం విద్యుత్‌షాక్ తగిలి మూడు గేదెలు మృతి చెందాయి. పొలాల్లో ఉదయం మేత కోసం వెళ్లిన గేదెలకు కిందపడి ఉన్న విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురయ్యాయి. రాత్రి వీచిన గాలికి స్తంభం పడి పోవడంతో ఉదయం అటూ వైపు వెళ్లిన గెదెలు వైర్లు తగిలి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. అటు వెళ్లిన వారు గమనించి వెంటనే విద్యుత్‌శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యుత్ సరఫరాను నిలిపి వేసి అధికారులు, బాధితులు రాములు, నారాయణ, సంపత్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అప్పటికే మూడు గెదెలు మృతి చెందాయి. గేదెలకు పరిహారం ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేశారు. పరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని విద్యుత్‌శాఖ ఏఈ రాంచందర్ తెలిపారు.

నగల చోరీ కేసులో ఒకరి అరెస్టు

మంచిర్యాలక్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల బస్టాండ్‌లో గద్దె సమ్మక్కకు చెందిన నగల చోరీ కేసులో గాజుల రాజారావును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జనవరి 30, 2025న పొక్కూరు గ్రామానికి చెందిన గద్దె సమ్మక్క బస్టాండ్‌లో ఆసిఫాబాద్‌కు వెళ్లేందుకు వేచి ఉండగా గుర్తు తెలియని వ్యక్తి దొంగలు ఉన్నారు జాగ్రత్త అని నమ్మబలికి ఆమె మెడలో నుంచి పుస్తెలతాడును దొంగలించాడు. సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా లక్సెట్టిపేట మండల్ ఉత్కూర్‌కు చెందిన గాజుల రాజారావు వద్ద నుంచి పుస్తెలతాడును స్వాధీన పరుచుకొని రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ఈ చోరీకి ఎస్ఐ కిరణ్ కుమార్, క్రైం పార్టీ హెడ్‌కానిస్టేబుల్ ఉపేందర్, కానిస్టేబుల్ లక్ష్మణ్, మహేశ్‌బాబు, రెడ్డిరాజుల తిరుపతి చాకచక్యంగా పట్టుకున్నందుకు వారిని సీఐ అభినందించారు.

చోరీకి గురైన కంప్యూటర్ సామగ్రి లభ్యం

లింగాపూర్, మే 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల చోరీకి గురైన కంప్యూటర్ సామగ్రి మంగళవారం లభ్యమయ్యాయి. ఇన్‌చార్జి ఎస్సై అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. మండలకేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయానికి ప్రభుత్వం అందజేసిన కంప్యూటర్లలోని బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు కొన్ని రోజుల క్రితం చోరీ చేశారు. దీంతో పాఠశాల యజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు పలువురి అనుమానితుల ఫింగర్ ప్రింట్స్ తీసుకుంటున్నారు. దీంతో భయపడిన దుండగులు చోరీ చేసిన సామగ్రిని మంగళవారం ఉదయం పిట్టగూడ వాగు వద్ద పడేశారు. స్థానికులు గమనించి పోలిసులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి వెళ్లి బ్యాటరీలను స్వాధీనం చేసున్నామని ఇన్‌చార్జి ఎస్సై తెలిపారు.

కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకుల వేధింపులు

మంచిర్యాలక్రైం, మే 13 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల కార్పొరేషన్ నస్పూర్‌లో ట్రాలీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న పులివాయిల సాయికిరణ్‌ను తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు వేధిస్తున్నారని మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పులిమడుగుల సాయి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గతంలో కమిషనర్ డ్రైవర్‌గా విధులు నిర్వర్తించేవాడినని కావాలనే కక్షపూరితంగా కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు తనను విధుల నుంచి తొలగించాలని పలుమార్లు కమిషనర్‌కు వినతిపత్రం అందజేసి ఉద్యోగం తొలగించాలని చూశారన్నారు. వారి వేధింపులకు మంచిర్యాల నుంచి నస్పూర్ మున్సిపాలిటీలో ట్రాలీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు నాయకులు తనను విధుల నుంచి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని వారి వల్ల ప్రాణహాని ఉందని తనకు న్యాయం చేయాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

కేంద్ర విధానాలతో కార్మికులకు ఇబ్బందులు

మందమర్రి టౌన్, మే 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో కార్మికులు ఇబ్బందులు పడుతారని, వెంటనే కార్మిక చట్టాలపై అనుసరిస్తున్న విధానాలను ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొర్విం రాజ్‌కుమార్ తుమ్మల రాజిరెడ్డి కోరారు. ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజిస్తూ కార్మిక చట్టాలు, హక్కులను నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు ఉద్యమించే సమయం ఆసన్నమైం దన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఏకపక్షంగా చట్టాలను కాలరాస్తుందని మండిపడ్డారు. గతంలో రైతు చట్టాలపై ఉక్కుపాదం మోపితే ఉద్యమంతో తిరిగి ఉపసంహరించుకుందన్నారు. అదాని, అంబానీ ఆస్తులను పెంచడం కోసం బొగ్గు సంస్థలను లేకుండా చేసే కుట్రలకు తెరలేపిందని మండిపడ్డారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో బొగ్గు పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని చెప్పారు. కొత్త గనుల ఏర్పాటు లేక దశాబ్ద కాలం పూర్తయింద న్నారు. నూతన గనులు లేకపోతే ఉపాధి అవకాశాలు కనుమరుగవుతాయన్నారు. త్వరలోనే పదికి పైగా పాత గనులు మూత పడే అవకా శాలు ఉన్నాయని తెలిపారు. బొగ్గు పరిశ్రమల ఆవిర్భా వం నుంచి ఉన్న 44 కార్మిక చట్టాలను తొలగించాలని చూడడం ఎవరికి మంచిది కాదన్నారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 20న దేశ వ్యాప్త సమ్మె చేపడుతున్నామని తెలిపారు. సమ్మె విజయవంతా నికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, దేవి భూమయ్య, మేడిపెల్లి సంపత్, రాజశేఖర్, అక్బర్ ఆలీ, బీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, చంద్రశేఖర్, ఎస్ వెంకటస్వామి, ఐలయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్మిక సంఘాల జేఏసీ నాయకులు



ప్రశంసాపత్రం అందజేస్తున్న జీఎం శ్రీనివాస్

సెక్యూరిటీ సిబ్బంది
సేవలు ప్రశంసనీయం

శ్రీరాంపూర్, మే 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ అండ్ పీసీ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. ఇటీవల ఇందారం ఉపరితల గని చెక్‌పోస్టుకు సమీపంలో దొంగలను పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బంది వెంకటేష్, తిరుపతి, శ్రీనివాస్, కొమ్మ బాపులను జీఎం అభినందించారు. వారికి ప్రశంసాపత్రాలు అందించి మాట్లాడారు. రూ. 80 వేల విలువైన సంస్థ సొత్తును వారు కాపాడారని ఆయన కొనియాడారు. నిరంతరం అప్రమత్తతతో చోరీని అడ్డుకున్నారని తెలిపారు. అనంతరం సెక్యూరిటీ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన స్టేజీని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె. వెంకటేశ్వర్ రెడ్డి, డీజీఎం(పర్సనల్) పి. అరవిందరావు, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, ఎస్ఈ(ఐఈడీ) కె కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ శంకరయ్య, ఇన్‌స్పెక్టర్లు రామిరెడ్డి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి సమాచారం

సమ్మెపై సన్నాహక సమావేశం

మందమర్రి టౌన్, మే 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం జేఏసీ నాయకులు ఈ నెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఏటీఈయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సమ్మె విజయవంతానికి సంబంధించి అనుసరించాల్సిన విధానాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కొర్విం రాజ్‌కుమార్, తుమ్మల రాజిరెడ్డి, సలేంద్ర సత్యనారాయణ, బీమనాథుని సుదర్శన్, దేవి భూమయ్య, ఎస్ వెంకటస్వామి, మేడిపెల్లి సంపత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

శ్రీరాంపూర్, మే 13 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శ్రీరాంపూర్ ఓసీపీ, ఆర్కే 5, ఎస్ఆర్‌పీ 3, 3ఏ గనులపై గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. ఆయా కార్యక్రమాలలో ఏఐటీ యూసీ ఉప ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు విశ్వనాథ్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు. ఎస్ఆర్‌పీ 3, 3ఏ గనిపై నిర్వహించిన గేట్‌మీటింగ్‌లో ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : ఎమ్మెల్యే

మందమర్రిటౌన్, మే 13 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి తెలిపారు. మంగళవారం మంచిర్యాలలోని తన నివాసంలో మున్సిపల్ కమిషనర్‌లతో సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను తనకు తెలియజేయాలన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. పన్నులు చెల్లించే ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమావేశంలో మందమర్రి, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్‌లు రాజలింగు, రాజు, డీఈ సుమతి, ఏఈ అచ్యుత్ పాల్గొన్నారు.

ప్రజల్లో చైతన్యంతోనే అగ్నిప్రమాదాల నివారణ

జైపూర్, మే13 (ఆంధ్రజ్యోతి): ప్రజల్లో చైతన్యం అవగాహన ద్వారానే అడవులు ప్లాంటేషన్‌లలో అగ్ని ప్రమాదాల నివారణ పూర్తిగా సాధ్యమవుతుందని అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజ్ గోగు సురేశ్ కుమార్ పేర్కొన్నారు. అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం మండలంలోని ముదిగుంట, నీలగిరి ప్లాంటేషన్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవిలో ప్లాంటేషన్‌లలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు మంటలు ఎలా ఆర్పాలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కాగజ్‌నగర్, బెల్లంపల్లి రేంజ్‌ల స్టేషన్ మేనేజర్‌లు లక్ష్మణ్, సునిత, ఫీల్డ్ సూపర్‌వైజర్లు రాజేశ్, శ్రీనివాస్, వాచర్లు శంకర్, సాయికిరణ్, లచ్చన్న, రాకేశ్, ఓదెలు, సంజీవ్‌లు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

మంచిర్యాల, మే13(ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలోని మార్క్స్‌భవన్‌లో భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయు)) ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బ్రహ్మానందం కోరారు. వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కరోనా కాలంలో నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంట్‌లో ప్రశపెట్టిందన్నారు. ఈ లేబర్ కోడ్‌లను కార్మికవర్గం ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న సార్వత్రికమ సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు మంతెన మల్లన్న, ఎండీ జాఫర్, రామన్న, భూత గడ్డ చిన్నయ్య, కామిల్ల దేవన్న, మేకల సురేందర్, భగత్ రాజేశ్, తిరుపతి, గణేష్, అరుణ పాల్గొన్నారు.

అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు ఏర్పాటు

తాండూర్, మే 13 (ఆంధ్రజ్యోతి) : తాండూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రేపల్లెవాడ జాతీయ రహదారిపై మంచిర్యాల జిల్లా సరిహద్దు చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. మంగళవారం చెక్‌పోస్టును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండగ వస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల్లో భాగంగా చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. 24 గంటల పాటు చెక్ పోస్టు వద్ద సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతీ ఒక్కరు సహకరించాలని, లేకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఏదైనా ఆపద ఉన్నా, ప్రమాదాలు జరిగినా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట సీఐ కుమారస్వామి, ఎస్ఐ కిరణ్‌కుమార్ ఉన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

తాండూర్, మే 13 (ఆంధ్రజ్యోతి) : పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ సూచించారు. మంగళవారం సాయంత్రం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ బక్రీద్ పండగ వస్తున్న నేపథ్యంలో ముస్లింలు పండగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ కుమారస్వామి, ఎస్ఐలు కిరణ్‌కుమార్, సౌజన్యముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

పశువులను అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

చెన్నూరు, మే 13 (ఆంధ్రజ్యోతి) :పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రాత్రి చెన్నూరు సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముస్లిం పీస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న బక్రీద్ పండగ దృష్ట్యా ఎవరైనా పశువులను పరిమితికి మించి అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పశువులను తరలించే సమయంలో సంబంధిత డాక్టర్ సర్టిఫికెట్ ఉండాలని సూచించారు. సీఐ దేవేందర్‌రావు, రూరల్ సీఐ సుధాకర్, ఎస్ఐ సుబ్బారావు, మున్సిపల్, పశు సంవర్ధక శాఖ అధికారులు, ముస్లింలు పాల్గొన్నారు.

సిబిల్ స్కోర్ సంబంధం లేకుండా
రుణాలు మంజూరు చేయాలి

బెల్లంపల్లి, మే13 (ఆంధ్రజ్యోతి): సిబిల్ స్కోర్ సంబంధం లేకుండా రాజీవ్‌యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని ఎంసీపీఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్‌లు అన్నారు. మంగళవారం ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సిబిల్ స్కోర్, ఎలాంటి షరతులు లేకుండా అర్హులకు అందజేయాలని డిమాండ్ చేశారు. అర్హులందరికి ప్రభుత్వం రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

నిందితుడి పరార్

లక్షెట్టిపేట, మే 13(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలో సబ్‌జైల్‌కు రిమాండ్‌కు తరలిస్తున్న నిందితుడు గజానంద్ మంగళవారం పోలీసుల నుంచి పరార్ అయ్యాడు. నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఒక దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. నిందితులకు కోర్టు రిమాండ్ విధించగా ఆదిలాబాద్ జిల్లా మావల మండలానికి చెందిన గజానంద్ అనే నిందితుడు లక్షెట్టిపేట సబ్ ముందు నుంచి పోలీసుల కళ్లు గప్పి పరార్ అయ్యాడు. పరార్ అయిన నిందితుడి గురించి పోలీసులు గాలిస్తున్నారు. నిందితుడు ఎవరికైనా కనిపించినా ఆచూకి తెలిసినా లక్షెట్టిపేట పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్సై సురేష్ తెలిపారు.

ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదిక

భీమిని, మే 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 12 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద 14వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 1 ఏప్రిల్ 2024 నుంచి 2025 మార్చి 31 వరకు రూ. 4.80 కోట్ల ఖర్చుతో 229 రకాల పనులను చేసినట్లు అధికారులు వెల్లడించారు. పది బృందాలతో మే 7 నుంచి 12వ తేదీ వరకు డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలు, వీఎస్‌లు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. పనుల్లో అవకతవకలను వెల్లడించారు. డీఆర్‌డీవో కిషన్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనుల్లో అవకతవకలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి రూ. 8000 జరిమానా విధించారు. రూ. 12432 రికవరీ చేయాలని ఆదేశించారు. పనుల్లో కొంత తేడా రావడంతో బాధ్యుల నుంచి రికవరీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ మాధవీలత, ఎంపీడీవో గంగమోహన్, అంబుడ్స్‌మెన్ శివరాం, విజిలెన్స్ అధికారులు కిరణ్, సురేష్, ఏపీవో భాస్కర్‌రావు, టీఏ, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

'వారంలో కొనుగోళ్లు పూర్తి చేయాలి'

దండేపల్లి, మే 13 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఇబ్బందులు లేకుండా వారంరోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని డీసీఎం మార్కెటింగ్ అధికారి రమేష్ నిర్వాహకులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని తెలుసుకున్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి విక్రయిస్తే, ప్రభుత్వ మద్దతు ధర పొందవచ్చునన్నారు. తూకంవేసిన ధాన్యం తరలించేందుకు ప్రతీ రోజు లారీలను పంపిస్తామన్నారు. ఆయన వెంట ఐకేపీ ఏపీఎం బ్రహ్మయ్య, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు అల్లంల అనిత ఉన్నారు.

శ్రీరాంపూర్ బస్టాండ్

అసౌకర్యాల తిష్ట

- తాగునీరు కరువు
- కనిపించని టాయిలెట్లు
- కుర్చీలు లేక కష్టాలు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్

శ్రీరాంపూర్, మే 13 (ఆంధ్రజ్యోతి): నిత్యం వేలాది మంది ప్రయాణికులు.. లక్షలాది రూపాయల ఆదాయం.. అయినా శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్‌లో అసౌకర్యాలు తిష్ట వేశాయి. తాగునీరు, టాయిలెట్లు అందుబాటులో లేవు. కూర్చునేందుకు కుర్చీలు కరువయ్యాయి. దీంతో ఇక్కడి నుంచి ప్రయాణం కొనసాగించే ఎం తో మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సింగరేణి కుటుంబాలు అధికం

శ్రీరాంపూర్‌కాలనీలో సింగరేణి కుటుంబాలు అధికంగా నివసిస్తాయి. ఇక్కడి వారంతా వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన వారు కావడంతో తమ స్వగ్రామాలకు రాకపోకలు కొనసాగిస్తారు. వివిధ అవసరాల నిమిత్తం ప్రజలు, చదువుల కోసం విద్యార్థులు ఆర్‌టీసీ బస్సులను వినియోగిస్తున్నారు.

2006లో బస్టాండ్ నిర్మాణం

తాళ్లపల్లి గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో అప్పటి సర్పంచ్ ఆధ్వర్యంలో 2006లో బస్టాండ్‌ను నిర్మించారు. ఇందుకోసం ఎస్‌జీఆర్‌వై నిధులు వినియోగించారు. అప్పుడు నిర్మించిన నాలుగు పిల్లర్లతో కూడిన షెల్టర్ తప్ప ఇక్కడ మరో వసతి లేదు. ఈ షెల్టర్‌లో 30 మంది వరకు మాత్రమే కూర్చునే వసతి ఉంది. తాగు నీరు గానీ, టాయిలెట్స్‌గానీ లేవు.

ఆదాయం ఘనం

శ్రీరాంపూర్ బస్టాండ్‌లో బస్సులు ఎక్కే ప్రయాణికుల ద్వారా ఆర్‌టీసీ సంస్థకు లక్షలాది రూపాయల ఆదాయం సమకూరుతోంది. కానీ వసతులు కల్పించడంలో అధికారులు వెనకంజలో ఉన్నారు. తాగు నీరు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణి కులు సమీప హోటళ్లలోగానీ, టేలాల్లోగానీ వాటర్ బాటిళ్లు కొనుగోలు చేసి తాగుతున్నారు. కొందరు అక్కడే ఉండే సోడా బండ్ల వద్ద సోడాలు తాగుతూ దాహార్తి తీర్చుకుంటున్నారు. ఎండాకాలం కనీసం చలివేంద్రం అయినా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. బస్టాండ్‌లో ఉన్న గద్దెలపై కేవలం 30 మంది వరకు మాత్రమే కూర్చునే అవకాశం ఉండడంతో మిగతా వారు నిల్చోవాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో నేరుగా సూర్య రశ్మి పడడంతో బస్టాండ్‌లో నిలబడేందుకు కూడా వీలు కావడం లేదు.

వసతుల కల్పనకు వినతి

బస్టాండ్‌లో తగిన వసతులు కల్పించాలని ప్రయాణికులు వేడుకుంటున్నారు. కూర్చునేందుకు కుర్చీలు, తాగు నీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని, బస్టాండ్‌ను మరింత పెద్దగా నిర్మించి తమకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎండాకాలం పూర్తయ్యే వరకు చలివేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



వేల సంఖ్యలో ప్రయాణికులు

అన్ని ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు సుమారు వెయ్యి నుంచి 1500 మంది వరకు శ్రీరాంపూర్ బస్టాండ్ నుంచి బస్సులు ఎక్కుతుంటారు. ప్రస్తుతం మహాలక్ష్మీ పథకం ప్రవేశపెట్టడం, పండుగలు, జాతరలు, ఇతర సందర్భాలలో వీరి సంఖ్య రెట్టింపు ఉంటుంది. అన్నింటికీ కేంద్రం మంచిర్యాల వైపు నుంచి గోదావరిఖని, కరీంనగర్, హైదరాబాద్, చెన్నూర్, కోటపల్లి, శిర్వంచ, భూపాలపల్లి, మంథని, బెల్లంపల్లి, తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రతీ ఆర్‌టీసీ బస్సు ఖచ్చితంగా శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్‌కు వస్తుంది. ఇక్కడ బస్సు ఎక్కే ప్రయాణికులు చాలా మంది ఉంటారు. ఒక్కోసారి సీట్లు కూడా లభించవు. మరో బస్సు కోసం వెయిట్ చేయాల్సి వస్తుంది. హైదరాబాద్, కరీంనగర్, గోదావరిఖని నుంచి వచ్చే ప్రయాణికులు జైపూర్, భీమారం, చెన్నూర్, కోటపల్లి, రామకృష్ణాపూర్, మందమర్రి, బెల్లంపల్లి, తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద బస్సుల కోసం ఎదురు చూస్తారు. రాత్రీ, పగలు తేడా లేకుండా ప్రయాణికులు ఇక్కడికి వస్తారు.

ఏజెన్సీ భూముల స్వాధీనంలో జాప్యమేల..?

(5వ పేజీ తరువాయి)

పరిస్థితుల్లో మండల రెవెన్యూ యంత్రాంగం కదిలింది. జనవరి 2న మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భూమన్న, సర్వేయర్ వినోద్, సదరు భూముల్లో సర్వే జరిపారు. విచారణలో సర్వే నెంబరు 17లో మొత్తం 1.12 ఎకరాల ఏజెన్సీ భూములు కబ్జాకు గురైనట్లు అధికారులు నిర్ధారించారు. అందులో గతంలో గిరిజనులకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన 34 గుంటల భూమి కూడా ఉన్నట్లు తేల్చి, బౌండరీలు ఏర్పాటు చేశారు. కబ్జాకు గురైన 34 గుంటల్లో 10 గుంటల తోపాటు దాని పక్కనే ఉన్న సర్వే నెంబరు 18లోనూ మరో 35 గుంటలు చెరబట్టిన వ్యాపారి ఆ మొత్తం స్థలంలో రైస్ మిల్లును నిర్మించాడు. భూముల సర్వే పూర్తికావడంతో సంబంధిత నివేదికను తహసీల్దార్ ఐటీడీఏ పీవోకు అందజేశారు. స్పందించిన పీవో కబ్జాకు గురైన ఏజెన్సీ భూమిని ప్రభుత్వ కస్టడికి తీసు కోవాలంటూ ఫిబ్రవరి 6న తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

మూడు నెలలైనా ముందుకు సాగని ప్రక్రియ..

మూడు నెలలు గడుస్తున్నా భూములను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు చేపట్టడంలేదు. గిరిజన భూములు కావడంతో పోలీస్‌శాఖ బందోబస్తు కోరామని, రెవెన్యూ అధికారులు చెబుతుండగా, బందోబస్తు ఏర్పాటు చేసేందుకు తమ శాఖ సిద్ధంగా ఉందని పోలీసులు చెబుతున్నారు. రెండు శాఖల సమన్వయ లోపంతో కలెక్టర్, అదనపు కలెక్టర్‌తోపాటు ఐటీడీఏ పీవోల ఆదేశాలు బేఖాతర్ అయ్యాయి. భూముల స్వాధీనం విషయంలో స్థానిక నాయకులు కొందరు ఇరు శాఖల అధికారులకు చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

ఇప్పటికైనా రెండు శాఖలు సమన్వయంతో పనిచేసి ఆక్రమిత గిరిజన భూములను స్వాధీనం చేసుకోవడం తోపాటు, కబ్జాకోరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బందోబస్తు కోసం లేఖలు రాశాను..
సంధ్యారాణి, తహసీల్దార్

కబ్జాకు గురైనవి ఏజెన్సీ భూములు కావడంతో స్వాధీనపరుచుకొనే క్రమంలో శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉంది. దీంతో బందోబస్తు ఏర్పాటు చేయాలంటూ రెండు నెలల క్రితం ఒకమారు, 15 రోజుల క్రితం మరోమారు పోలీస్‌శాఖకు రెండు సార్లు లేఖలు రాసాము. పోలీస్‌శాఖ ప్రొటెక్షన్ ఇస్తే భూములు స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.

తహసీల్దార్ కోరితే బందోబస్తు ఏర్పాటు చేస్తాం..
దండేపల్లి ఎస్సై తహసీనోద్దిన్

బందోబస్తు కోసం తహసీల్దార్ లేఖ రాసిన విషయం వాస్తవమే. అయితే మొన్నటి వరకు ఎమ్మెల్సీ ఎన్నికలు, ఆ తరువాత వివిధ రకాల పరీక్షల కారణంగా సిబ్బంది ఆ డ్యూటీల్లో నిమగ్నమై బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ప్రత్యేక విధులు ఏవీ లేనందున తహసీల్దార్ బందోబస్తు కావాలని కోరితే తప్పకుండా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

మహిళా ఉద్యోగులపై వేధింపులకు పాల్పడితే చర్యలు

మందమర్రిటౌన్, మే 13 (ఆంధ్రజ్యోతి) : పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులపై లైంగిక వేధింపులకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మందమర్రి జీఎం దేవేందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన వర్క్‌షాప్ టూ క్రియేట్ అవేర్‌నెస్ సెక్సువల్ హెరాస్‌మెంట్ యాక్ట్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో జీఎం పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో మహిళల ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురి కాకుండా యాజమాన్యం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.

మొక్కలను సంరక్షించాలి

మందమర్రిరూరల్, మే 13 (ఆంధ్రజ్యోతి) : నర్సరీల్లో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు సూచించారు. మంగళవారం వెంకటాపూర్ గ్రామంలో పర్యటించారు. పారిశుధ్య పనులను, డంపింగ్‌యార్డు, నర్సరీని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాల్లో పారిశుధ్యపనులను చేపట్టాలన్నారు. రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ లేకుండా చూడాలని, ఇంటింటికి సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించాలన్నారు. పంచాయతీ రిజిష్టర్‌లను తనిఖీ చేశారు. ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఉన్నారు.

ప్రజలతో ఉన్నవాడే నాయకుడు

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



శ్రమదానం చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

జన్నారం, మే13 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఉన్నవాడే నాయకుడవుతాడని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన శిక్షణ తరగతుల్లో బాగంగా మూడవ రోజు ఉదయం శిక్షణకు హాజరైన సభ్యులతో ఉదయం 6గంటలకే ప్రధాన రహదారిపై శ్రమదాన కార్యక్రమం నిర్వహించి నాళాల్లో ఉన్న చెత్తను తొలగించారు. ప్రజల సమస్యలపై అవగా హన తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటితోపాటు అన్నిట్లో ముందు ఉండి నడిపించే వాడే నాయకుడు, మార్గనిర్దేశకుడు అవుతాడన్నారు. ప్రతి సభ్యుడు కష్టపడి పని చేస్తునే గుర్తింపు లభిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జాతీయ ఆదివాసీ గిరిజన శిక్షణ తరగతుల కన్వీనర్ రాహుల్‌బల్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ నాయక్, జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతిలతో పాటు మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ, నాయకులు, లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, మేకల మాణిక్యం, ఇందయ్య, షాకీర్‌లతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటాం

ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ ప్రభుత్వానికి వారదిగా ఉండే జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన ప్రెస్‌క్లబ్ భవనాన్ని ప్రారంభించారు. ప్రజల సమస్యలపై పోరాడుతూనే జర్నలిస్టులు సమాజంలో వారి పరిస్థితులు మాకు అవగాహన ఉన్నాయని, వారికి ఎల్లవేలాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ, తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో ఉమర్‌షరీఫ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షులు మల్లేశం, భానుకిరణ్, కార్యదర్శి లింగన్న, కోశాధికారి శేఖర్, విలేకరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే లక్ష్యంగా పోరాటాలు

మందమర్రి టౌన్, మే 13(ఆంధ్రజ్యోతి) : మందమర్రి పట్టణ ప్రజా సమస్యల సాధనతో పాటు అభివృద్ధే లక్ష్యంగా తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాలను చేపట్టబోతున్నామని బీజేపీ పట్టణ అధ్యక్షుడు చప్పిడి నరేష్, సంజీవరావు పేర్కొన్నారు. మంగళవారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమంతో పాటు ప్రగతికి మోదీ నేతృత్వంలో పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. కొన్ని ప్రభుత్వ భూములను సింగరేణి ఆక్రమించు కుందని వారు ఆరోపించారు. పట్టణంలోని లెదర్ పార్కుకు సంబంధించిన భూములను సింగరేణి ఆక్రమించుకొని సోలార్ ప్రాజెక్టు ఇవ్వడం సరికాద న్నారు. సింగరేణి పరిసర ప్రాంతాల అభివృద్ధికి యాజమాన్యం కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కూడా కుంటుప డిందని వారు ఆరోపించారు. పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీలో ప్రజా సమస్యలను పరిష్కరించే వారు కరువయ్యారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు డీవీ దీక్షిత్‌లు, మల్యాల రాయమల్లు, దార రవిసాగర్, రొడ్డ మోహన్, పోతునూరి రాజేందర్, వినయ్, రంగు శ్రీనివాస్, నట్ల తిరుపతి, సత్యంబాబు, మహేష్, రమణచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వేర్వేరు చోట్ల రెండు ద్విచక్రవాహనాల చోరీ

మంచిర్యాలక్రైం, మే13(ఆంధ్రజ్యోతి): దేవాపూర్ మండలం కాసిపేటకు చెందిన పులగాని లక్ష్మణ్ ద్విచక్ర వాహనం చోరికి గురైనట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 11న మంచిర్యాల పట్టణం ఆసుపత్రి ముందు పార్కింగ్ చేసి ఉంచిన ఏపీ01ఎస్0875 వాహనాన్ని దొంగలించినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గాంధీనగర్ గోపాల్‌వాడకు చెందిన సిద్దోజీ కాళీదాసు ద్విచక్రవాహనం ఏప్రిల్ 22న చోరికి గురైనట్లు ఎస్ఐ తెలిపారు. రైల్వే స్టేషన్‌లో హమాలీవాడవైపు ద్విచక్ర వాహనం టీఎస్19 2744 ద్విచక్రవాహనం చోరికిగురైనట్లు తెలిపారు. బాధితుడు వరంగల్‌కు వెళ్లి తిరిగివచ్చేసరికి కనబడుట లేదని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు అవగాహన

నస్పూర్, మే 13 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థినీలకు మంగళవారం షీటీం ఎస్ఐ హైమా ఆధ్వర్యంలో చట్టాలు, లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. పాఠశాలలో సమ్మర్ క్యాంప్ శిక్షణ పొందుతున్న విద్యార్థినులకు చట్టాలు, లైంగిక వేధింపులపై సూచనలు, సలహాలు ఇచ్చారు.

మెరుగైన వైద్యం కోసం కృషి చేస్తున్నాం

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి వైద్యం అందిస్తున్నారు?

జవాబు: ప్రభుత్వం 30 పడకల ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దింది. కానీ పూర్తి స్థాయిలో వైద్యులు నియమించలేదు. అయినప్పటికీ ఉన్న వైద్య సిబ్బందితో రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నాం. ఖాళీ వైద్య పోస్టులకు సంబంధిత ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం.

ఆంధ్రజ్యోతి: ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో మందులు ఉన్నాయా?

జవాబు: ఆసుపత్రికి బెల్లంపల్లి నియోజకవర్గం నుంచే కాకుండా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి రోగులు వస్తుంటారు. ప్రతి రోజు 400లకు పైగా ఓపీలు వస్తాయి. వీరందరికీ సరిపోయే విధంగా మందులు, ఇంజక్షన్‌లు, ఫ్లూయిడ్స్ ఆసుపత్రిలో సిద్ధంగా ఉన్నాయి. మరో ఆరు నెలలకు సరిపడే విధంగా ముందస్తుగానే అన్ని రకాల మందులను ఆసుపత్రిలో నిల్వ ఉంచుకున్నాం.

ఆంధ్రజ్యోతి : ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ఎలా ముందుకు వెళ్తున్నారు?

జవాబు : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెంచేందుకు వైద్యులందరం కలిసి ముందుకు వెళ్తున్నాం. ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు చేసినందుకు గుర్తింపు వచ్చింది. ఆసుపత్రి వైద్య సిబ్బంది సహకారంతోనే రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తెచ్చుకున్నాం. ప్రభుత్వ ఆసుపత్రిలో నమ్మకం కలిగించే విధంగా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వేసవి దృష్ట్యా ఆసుపత్రిలో నదుపాయాలు తీసుకుంటున్నారు?

జవాబు : ఎవరైన వడదెబ్బకు గురై ఆసుపత్రికి వస్తే వైద్యం అందించేందుకు పూర్తి స్థాయిలో అన్ని రకాల మందులు ఉన్నాయి. ఓఆర్ఎస్ పాకెట్లతో పాటు ఫ్లూయిడ్స్ ఎక్కువ మొత్తంలో అందుబాటులో ఉంచుకున్నాం.

-బెల్లంపల్లి (ఆంధ్రజ్యోతి)

సంక్షిప్త సమాచారం

నెన్నెల : పెద్దలంబాడితండా శివారు మామిడి తోటలో నాటుసార తయారు చేస్తున్న కన్నెపల్లి మండలం వీగాం గ్రామానికి చెందిన బుర్స మారయ్యను మంగళవారం పట్టుకున్నామని ఎస్సై ప్రసాద్ తెలిపారు. మారయ్య వద్ద ఉన్న 15 లీటర్ల గుడుంబా లభ్యమైందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

కోటపల్లి : అటవీ పోడు భూముల్లో హక్కు పత్రాలు కలిగిన వారు మాత్రమే సాగు చేసుకోవాలని అటవీ శాఖ రేంజర్ సదానందం అన్నారు. మంగళవారం మండలంలోని బొప్పారం, ఎడగట్ట, పారుపెల్లి గ్రామాల్లో రైతులకు పోడు భూములు, హక్కు పత్రాలపై అవగాహన కల్పించారు.

కాసిపేట: ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూ ములకు హక్కు పత్రాలు లేకుండా రైతులు ఎవరు సాగు చేయవద్దని ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అన్నారు. మంగళవారం దేవాపూర్ పంచాయతీ పెద్దపూర్‌లోని రైతులకు అవగాహన కల్పించారు.

భీమిని : మండలంలోని ఖర్జీభీం పూర్ గ్రామంలో మంగళవారం పోడు భూములు అటవీ సంరక్షణపై ఆర్ఓ ఎఫ్ఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తాండూర్ సెక్షన్ అధికారి సువర్ణ మాట్లాడుతూ అటవీ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందన్నారు. బీట్ అధికారి గోపీకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం శాంతిఖనిగని వద్ద గేటుమీటింగ్ నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ సెంట్రల్ సెక్రటరీ రాజిరెడ్డి, సుదర్శన్, ఐఎఫ్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, నాయకులు పాల్గొన్నారు.

జైపూర్: బక్రీదు పండుగను పురస్కరించుకొని అనుమతులు లేకుండా జంతువులను రవాణ చేస్తే కేసులు నమోదు చేస్తామని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఏసీపీ కార్యాలయంలో బుట్చర్లు, జంతు రవాణ దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐలు శ్రీధర్, శ్వేత, సంతోష్, పాల్గొన్నారు.

హాజీపూర్: ఈ నెల 14 నుంచి 31వ తేది వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు మంచిర్యాల జిల్లా ఉద్యోగులకు విధులు కేటాయిస్తూ జైశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, డీఎల్‌పీవో సప్తర్ అలీతో పాటు పది మంది ఎంపీవోలు, ఆరుగురు ఎంపీడీవోలకు విధులు కేటాయించారు. వీరందరూ కాళేశ్వరం వద్ద 12 రోజుల పాటు విధులు నిర్వహించనున్నారు.





ప్రాజెక్టులున్నా.. ప్రయోజనం సున్నా

- పెండింగ్‌లోనే నిర్మాణాలు
- ముందుకు కదలని పనులు
- ఏళ్లుగా సాగునీటికి రైతుల అవస్థలు
- నీటి వనరులున్నా ఉపయోగం పడని వైనం

జిల్లాలో పలు ప్రాజెక్టులు ఉన్నా రైతులకు సాగునీ రు అందించలేని పరిస్థితి నెలకొంది. ఏళ్ల తరబడి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోక పోవ డంతో ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా రైతులకు రెండు పంట లు తీసే అవకాశం లేకుండా పోయింది. ప్రాజెక్టులు రైతులకు ఉపయోగపడేలా సరైన ప్రణాళికతో అధికా రులు ముందుకు వెళ్లక పోవడంతో కేవలం వర్షాధా రపైనే పంటలు సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఆసిఫాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాలుగా జిల్లా రైతాంగానికి పంటల సాగుకు వర్షాధారమే దిక్కవుతోంది. ఏళ్ల గా ప్రధాన ప్రాజెక్టులున్నా పెండిం గ్‌లో ఉండడంతో సాగులో పెద్దగా మార్పు జరగడం లేదు. సరైన సాగునీటి వసతి లేక వేలాది ఎకరాల భూమి నిరుప యోగంగా మారుతుంది. గత్యంతరం లేక ఆరుతడి పంటలతో సరిపెట్టాల్సి వస్తుంది. చివరి వానస్తే పంట లేకుంటే లేదు అన్న చందంగా రైతుల స్థితి ఉంది. రైతులు వర్షాదార పంటలపై ఆధార పడుతూ కా లం వెళ్లదీస్తున్నారు. ప్రాజెక్టు పూర్తై సక్ర మంగా నీరందిస్తే తప్ప సాగు పండుగలా మారే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు ఉన్నప్పటికీ అవి పెండింగ్‌లోనే ఉన్నాయి. ప్రధానంగా కుమరం భీం ప్రాజెక్టు, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి స్థాయిలో కాలేదు. వీటితో నాటి వట్టివాగు, చెలిమెల వాగు ప్రాజెక్టు కాలువలు మరమ్మతులకు నోచుకోవడం లేదని రైతులు చెబుతున్నారు.

• అందని సాగునీరు..

జిల్లాలో సాగునీటికి గుండెకాయ వంటి కుమరం భీం ప్రాజెక్టు కూడా ఏళ్లుగా రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరందించడం లేదు. పది టీఎంసీల సామర్థ్యం తో సుమారు రూ.600 కోట్లకు పైగా అంచనాలతో నిర్మితమైన ఈ ప్రాజెక్టు లక్ష్యంలో సగం కూడా నీరందించడం లేదు. కుడి ప్రధాన కాలువ ద్వారా ఆసిఫాబాద్ మండల పరిధిలో ఆరు వేల ఎకరాలు, ప్రధాన ఎడమ కాలువ ద్వారా ఆసిఫాబాద్‌తో పాటు కాగజ్‌నగర్, సిర్పూర్(టి) మండ లాల్లోని 45,500 ఎకరాలకు సాగునీటిని అందించాలని ప్రాజెక్టును రూపొందించారు. ప్రాజెక్టు ప్రధాన నిర్మాణం పూర్తై ఏళ్లు గడుస్తున్నా కాలువల పనులు పూర్తి కాలేదు.

• 24,500 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా..

ఆసిఫాబాద్ మండలం వట్టివాగు నీటిని స్థానిక పొలాలకు అందించాలనే ఉద్దేశ్యంతో 1998లో 24,500 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. కుడి కాలువ ద్వారా 21,800 ఎకరాలు, ఎడమ కాలువ ద్వారా 2,700 ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్దేశించారు. కాలువలు ప్రాజెక్టు నిర్మాణం నుంచి ఆధునికీకరణకు నోచుకోవడం లేదు. దీనికి తోడు ఇప్పటికే కాలువలు మొత్తం దెబ్బతిన్నాయి. లైనింగ్ కోల్పోయి చెట్లు ఏపుగా పెరిగి అధ్వానంగా మారాయి. చాలా చోట్ల కాలువలు నామరూపాలు లేకుండా పోయాయి. దీంతో ఆసిఫాబాద్, రెబ్బెన మండలాల పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగు నీరు అందించే స్థితిలో లేదు. అధికారులు ఆధుని కీకరణ పనుల కోసం ప్రతిపాదనలను పంపిన ప్పటికీ వాటికి నిధులు విడుదల కాలేదు.

• పెద్దవాగుపై నిర్మించిన..

కాగజ్‌నగర్ మండలంలోని పెద్దవాగుపై నిర్మించిన జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తవ్వలేదు. కాగజ్‌నగర్, దహెగాం మండలాల పరిధి 15,000 ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో ప్రాజెక్టు నిర్మాణ పను లను చేపట్టిన ప్పటికీ నత్తనడకన కొనసాగు తున్నా యి. భూ సేకరణ, తదితర సమస్య లతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. దీంతో ప్రాజెక్టు నిర్మాణం పనుల్లో జాప్యంతో ఆయకట్టు దారులు ఆవేదన వ్యక్తం చేస్తునా ్నరు. ప్రాజెక్టు నిర్మాణం చేపడితే తమ భూములు పంట పొలాలుగా మారుతాయని ఆశించిన రైతులకు నిరాశే ఎదురవుతోంది. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి
- బోగే ఉపేందర్, సీపీఐ జిల్లా నాయకుడు



జిల్లాలో పెండింగ్‌లో ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి. జిల్లాలో పంటల సాగు కోసం సరిపడ నీరు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. కుమరం భీం ప్రాజెక్టు నిర్మించినప్పటికీ ప్రధాన కాలువల పనులు చేపట్టలేదు. వట్టివాగు ప్రాజెక్టు కాలువలు పూర్తిగా ధ్వంసమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కాలువల మరమ్మతుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలి.

ప్రశాంతంగా పాలిసెట్



విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఆసిఫాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశం కోసం మంగళవారం జిల్లాలో నిర్వహించిన పాలిసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 1,032 మది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. కానీ 965 మంది హాజరయ్యారు. 93.5 శాతం హాజరు నమోదు అయింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో 336 మంది విద్యార్థులకు 312 మంది, గిరిజన సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో 240 మందికి 223 మంది, మాతృశ్రీ కళాశాలలో 240 మందికి గాను 227, వాంకిడి మండలం బెండార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 216 మందికి 203 మంది విద్యార్థులు హాజయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపించారు. పరీక్షా కేంద్రాలను పాలిసెట్ కో ఆర్డినేటర్ కనకయ్య తనిఖీ చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కౌటాల, మే 13 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని చెప్పారు. దీని వల్ల మద్దతు ధరతో పాటు సన్నరకంకు రూ.500 బోనస్ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ మనోహర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య, ఎంపీడీవో రమేశ్, నాయకులు రాజేం దర్‌గౌడ్, విజయ్, పీఏసీఎస్ చైర్మన్ మారుతి, ఏఓ ప్రేమలత, కార్యదర్శి సాయికృష్ణ, మోతి రాం, తిరుపతి, మధుకర్, వెంకటేష్, ఏఈవోలు, సింగిల్ విండో డైరెక్టర్లు పాల్గొన్నారు.

సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలం

ఆసిఫాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఆనంద్‌కుమార్ అన్నారు. మండలంలోని బూర్గుడ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పని ప్రదేశాలను పరిశీలిచారు. కూలీలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న బూర్గుడలో 200 మంది కూలీలు పని చేస్తున్నారని చెప్పారు. వారికి కనీసం తాగునీరు, టెంటు, మెడికల్ కిట్ లాంటి సదుపాయాలు కల్పించక పోవడం శోచనీయమన్నారు. కూలీలకు వేతనం కూడా సక్రమంగా చెల్లించడం లేదన్నారు. కార్యక్రమం లో నాయకులు పాల్గొన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

రెబ్బెన, మే 13 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో మెడికల్ ఇన్వాలిడేట్ అయిన ఇద్దరు ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామక పత్రాలను మంగళవారం జీఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థకు తరగని వనరులున్నాయన్నారు. క్రమశిక్షణతో పని చేసి ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని సూచిచారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, బెల్లంపల్లి ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు, కైరిగూడ పీవో మచ్చగిరి నరేందర్, ఎస్‌ఓటు జీఎం ఉమాకాంత్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అర్చన పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

ఆసిఫాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపానికి గురైన యువకుడు సోమవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై శ్యాంరావు తెలిపిన వివరాల ప్రకారం.. అడ గ్రామానికి చెందినబామినె గణేశ్(35) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నారు. 20 ఏళ్ల క్రితం వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన శారదతో వివాహం జరిగింది. కొద్ది కాలంగా గణేశ్ మద్యంకు బానిసయ్యాడు. వచ్చిన డబ్బులతో మద్యం తాగుతూ భార్యతో గొడవ పడేవాడు. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దీంతో గణేశ్ మనస్తాపానికి గురై సోమవారం రాత్రి ఇంట్లో దూలానికి చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్యాంరావు తెలిపారు.

ఉపాధి కూలీల నిరసన

కాగజ్‌నగర్, మే 13 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు మంగళవారం గ్రామంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమకు గతంలో చేసిన పనుల తాలుకూ బిల్లులు రావడం లేదన్నారు. అధికారులకు పలుమార్లు సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు సమర్పించినప్పటికీ పరిష్కరించడం లేదన్నారు. తమకు వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. నిరసన చేస్తున్న విషయం తెలుసుకొని ఎంపీడీవో కోట ప్రసాద్ అక్కడికి చేరుకున్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ బకాయిల విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లుతామని, వారి సూచన మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నమూనా ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

సిర్పూర్(టి), మే 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అర్హులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను నమూనా ప్రకారమే నిర్మించుకోవాలని హౌసింగ్ శాఖ ఏఈ సజియోద్దీన్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటిని మంగళవారం పరిశీలించారు. 600 సెంటీమీటర్లలో నిర్మించుకోవాలని, అంతకంటే ఎక్కువ స్థలంలో చేపడితే బిల్లులు రావని తెలిపారు.

ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు

ఆసిఫాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): ఇంటింటికి ఇంటర్నెట్, వేగవంతమైన బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని టీ-ఫైబర్ డీఎం వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్యక్రమంలో భాగంగా టీ- ఫైబర్ కార్యక్రమంపై జిల్లాలోని కేబుల్ ఆపరేటర్లతో మంగళవారం టీ-ఫైబర్ డీఎం వెంకటేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కేబుల్ ఆపరేటర్లతో భాగస్వామ్యమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి ఇంటర్నెట్ అందించాలనే ఉద్దేశ్యంతో తగిన చర్యలు తసుకుంటున్నదని తెలిపారు.

కొనసాగుతున్న దరఖాస్తుల పరిశీలన

వాంకిడి, మే 13 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతోంది. మండలంలో 28 గ్రామ పంచాయతీలను గాను ఈ నెల 12వ తేదీ వరకు 27 గ్రామ పంచాయతీలలో దరఖాస్తు చేసు కున్న అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేశామని ఎంపీడీవో ప్రవీణ్‌కు మార్ తెలిపారు. వాంకిడి నుంచి ఎక్కు వ దరఖాస్తులు రావడంతో మంగళ, బుధ వారాల్లో పరిశీలిచనున్నామని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో టీజీబీ మేనేజర్ కృష్ణ, ఐకేపీ ఏపీఎం మహేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

దహెగాం, మే 13 (ఆంధ్రజ్యోతి): అకాల వర్షాలు పడుతున్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండ లంలోని కల్వాడ, కుంచవెల్లి, చంద్రపల్లి, గిరివెల్లి, ఒడ్డుగూడ, దహెగాం, లగ్గాం గ్రామాల్లో ధా న్యం కొనుగోలు కేంద్రాలను డీపీవో శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. తేమ శాతం 17 వచ్చే వరకు ఆరబెట్టాలని చెప్పారు. ప్యాడీ క్లీనర్ ద్వారా తూర్పార బట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, కనీస వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించారు. కాగా ఖర్జీ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. తమ గ్రామంలో 20 లారీల పైన ధాన్యం వస్తుందని, గ్రామంలోనే కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో డీసీవో బిక్కు, డీటీ లలిత, డీటీలు రాజ్ కుమార్, శ్రీనివాస్, ఎంఆర్ఐ నాగభూషణం, ఎంపీఓ రామకృష్ణ, ఏఈఓలు వంశీ, ఆనంద్, సుస్మిత, సీఈవో నారాయణ, పీపీసీ ఇన్‌చార్జిలు జీవన్, సాయి, నర్సింహా, ఏపీఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం నారాయణపూర్, కొమురవెల్లి, ఇందిరానగర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం అదనపు కలెక్టర్ డేవిడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. గిట్టుబాటు ధర లభించాలంటే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని చెప్పారు. ప్రస్తుతం అకాల వర్షాలు కురిసే అవకాశాలున్నందున ధాన్యం కుప్పలు వద్ద టార్పాలిన్లను రైతులు సిద్ధంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆయన వెంట పీడీ దత్తారావు, తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఏపీఎం వెంకటరమణ శర్మ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

కాగజ్‌నగర్, మే 13 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క సోమవారం రాత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యావ్యవస్థ బలోపేతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, లెక్చరర్ లక్ష్మినారాయణతో పాటు సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దండే విఠల్, ఔఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

రెబ్బెన, మే 13 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈ నెల 20న చేపట్టే సార్వత్రిక సమ్మె పోస్టర్లను మంగళవారం రెబ్బెనలో ఏఐటీయూసీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ , మండల అధ్యక్షుడు రమేశ్, కార్యదర్శి దేవాజీ, నాయకులు శంకర్, ప్రవీణ్, నర్సయ్య, లక్ష్మి, కమలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కృష్ణామాచారి, మధ్యాహ్న భోజన కార్మికులు బాయక్క, కళావతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

ఆసిఫాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈ నెల 20న నిర్వహించే సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎన్‌హెచ్‌ఎం ఆల్ క్యాడర్స్ సిబ్బంది మంగళవారం డీఎంహెచ్‌వో సీతారాంకు సమ్మె నోటీసు అందజేశారు. సమ్మెకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ నాయకుడు దివాకర్, నాయకులు సురేష్, చిరంజీవి పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో గాయపడిన వారిని ఆదుకోవాలి



డీఎఫ్‌వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆసిఫాబాద్, మే 13 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మండలంలోని కౌటగూడ గ్రామానికి చెందిన కుమురం రాజుబాయి, కుమరం రవి, కుమరం ప్రేమలతపై అడవిపంది దాడి చేసి గాయ పర్చిందని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని మంగళవారం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు డీఎఫ్‌వో నీరజ్‌కుమార్ టిబ్రివాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అడవి పంది దాడి చేసి 12 రోజులు గడిచిందని చెప్పారు. వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ ఆ కుటుంబాలకు చట్ట ప్రకారం రావాల్సిన బెనిఫిట్స్ అందిస్తామన్నారు. దీనిపై విచారణ చేయాలని ఎఫ్ఆర్వోను ఆదేశించారు. వెంటనే బీట్ ఆఫీసర్లు రాజేష్, ప్రభాకర్‌లు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు టీకానంద్, కార్తీక్, బాధిత కుటుంబ సభ్యులు మోతిరాం, వివప్రసాద్, వెంకటేష్, గ్రామస్థులు విజయ, శ్రీకాంత్, నాగార్జున తదితరలు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిని నిర్మూలించవచ్చు



మాట్లాడుతున్న టీం లీడర్ వెంకటేశ్వరచారి

బెజ్జూరు, మే 13 (ఆంధ్రజ్యోతి): కుష్టు వ్యాధిని నిర్మూలించవచ్చని రాష్ట్ర వ్యాధి నివారణ బృందం టీం లీడర్ వెంకటేశ్వరచారి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కుష్టు వ్యాధి నిర్మూలనపై ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిగ్రస్తులను ఎలా గుర్తించాలి, వ్యాధిగ్రస్తులకు ఎలాంటి చికిత్స అందించాలి అనే దానిపై వివరించారు. స్పర్శ లేని మచ్చలు శరీరంలో ఏర్పడితే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కుష్టు వ్యాధిపై ప్రజల్లో ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా వారికి తగిన అవగాహన కల్పించాలని సూచించారు. కుష్టు వ్యాధి ప్రమాదకరం కాదని, అదిలోనే గుర్తిస్తే నయం అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో కొత్తగా నాలుగు వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. వారికి తక్షణమే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు శ్రీనివాసరెడ్డి, అరుణ, రాజేందర్ పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): కుష్ఠు వ్యాధి రహిత సమాజం కోసం వైద్య సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్ఠు వ్యాధి బృందం సభ్యులు సూచించారు. మండల కేంద్రంలోని వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎండీఈ మాత్రల ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బృందం సభ్యులు డీపీఎంవో వెంకటేశ్వచారి, శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎంవో అరుణ, డీఎస్‌వో సురేందర్, డాక్టర్ నవత, హరిసింగ్, రవీందర్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.